క్లుప్తంగా

'నాడు–నేడుకు ఎంపిక చేయాలి'



సాయిరాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొఠారీ గ్రామ పంచాయతీ పరిధి పూర్ణాటకం ప్రాథమిక పాఠశాలను నాడు–నేడు మూడో విడతలో ఎంపిక చేయాలని సర్పంచ్ దుక్క ధనలక్ష్మి కోరారు. ఈ మేరకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజుకు శనివారం వినతిపత్రం అందజేశారు. పాఠశాల పాక్షికంగా దెబ్బతిందని, అదేవిధంగా ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు. కొఠారీ గ్రామంలోని హరిజన వాడలో ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. ఆమెతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు దుక్క ఆనంద్, కొఠారీ దేవరాజు తదితరులు ఉన్నారు.

'విద్యాశాఖదే బాధ్యత'



స్టాక్ పాయింట్ పరిశీలిస్తున్న డీఈవో పగడాలమ్మ

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న జగనన్న విద్యా కానుక వస్తువులు విద్యార్థులకు చేరేవరకు భద్రపర్చాల్సిన బాధ్యత విద్యాశాఖదే అని డీఈవో గార పగడాలమ్మ సూచించారు. పట్టణంలోని జేవీకే–4 స్టాక్ పాయింట్ పురుషోత్తపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆమె పరిశీలించారు. ఆమెతో పాటు ఎంఈవో కె.అప్పారావు, ఏపీవో తేజేశ్వరరావు, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ఉన్నారు.

సూపరింటెండెంట్‌గా మేఘన



మేఘన

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ అగ్గున మేఘన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు డాక్టర్ చిన్నంనాయుడు ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. దీంతో పూర్తిస్థాయి బాధ్యతలు నిర్వర్తించాలని శాఖపరమైన ఆదేశాలు రావడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఔదార్యం



లలితకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నందిగాం: మండలంలోని శివరాంపురం గ్రామానికి చెందిన పిల్లల రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి హ్యూమానిటీ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆర్థిక సాయం అందజేసి ఔదార్యం చాటుకుంది. మృతుడు రాముకి 10 నెలల కుమారుడుతో పాటు భార్య ప్రస్తుతం 5 నెలల గర్భిణిగా ఉందనే విషయం తెలుసుకొని రూ.30 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

వలంటీర్ ఉదారత



ఆర్థిక సాయం అందజేస్తున్న వలంటీర్ తదితరులు

కంచిలి: కవిటి మండలం లండారిపుట్టుగ పంచాయతీ పరిధి శవసానపుట్టుగ గ్రామానికి చెందిన గ్రామ వలంటీర్ ఈగల వల్లభరావు ఉదారత చాటుకున్నాడు. కంచిలి మండలంలోని పెద్దశ్రీరాంపురం పంచాయతీ చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెందిన చిన్నారి లండ యోగేంద్ర న్యూరోబ్లాస్టోమా అనే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని చలించిపోయాడు. తన వంతుగా మార్చిలో తనకు వచ్చిన గౌరవవేతనం రూ.5 వేలను చిన్నారి కుటుంబానికి పెద్దశ్రీరాంపురం సర్పంచ్ బల్లెడ సుమన్ తదితరుల చేతుల మీదుగా శనివారం అందజేశాడు. కార్యక్రమంలో గ్రామస్తుడు తలగాన మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

టెక్కలి రూరల్: స్థానిక అక్కపు వీధికి చెందిన ఒక యువతి కనిపించడం లేదని ఆమె తల్లి కల్యాణి టెక్కలి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. శుక్రవారం సాయంత్రం యువతి ఇంటి నుంచి బయటకు వెళ్లిందని, మరలా తిరిగిరాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి ఇంటికీ పలకరింపు



కవిటి: కొత్తపుట్టుగలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

- జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'
- ప్రజా సంక్షేమాన్ని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: కొజ్జీరియాలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కడియాల ప్రకాష్ తదితరులు



కవిటి: చిన్న మెళియాపుట్టుగలో జగనన్నే మా భవిష్యత్‌లో వైస్ ఎంపీపీ నేతాజీ



కవిటి: రాజపురం–2లో స్టిక్కర్ అతికిస్తున్న యూత్ కన్వీనర్ ఎన్ని అశోక్ తదితరులు



మందస: పొత్తంగిలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న ఎంపీపీ దానయ్య తదితరులు



కోటబొమ్మాళి: కిష్టుపురంలో సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం



కోటబొమ్మాళి: కొత్తపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకులు



కోటబొమ్మాళి: లబ్ధిదారులకు వివరిస్తున్న వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు తదితరులు



కాశీబుగ్గ: చినంచలలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: నర్సిపురంలో స్టిక్కర్లు అతికిస్తున్న నాయకులు



సోంపేట: కొర్లాం పంచాయతీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకులు



కంచిలి: కంచిలిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్ తదితరులు



సంతబొమ్మాళి: సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి తదితరులు



ఇచ్ఛాపురం: లబ్ధిదారులతో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ



ఇచ్ఛాపురం రూరల్: జగన్నాథపురంలో స్టిక్కర్లు అతికిస్తున్న జేసీఎస్ కన్వీనర్ పురుషోత్తం, ఎంపీటీసీ మంధాకిని తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో స్టిక్కర్ అతికిస్తున్న సర్పంచ్ రాజశేఖరరెడ్డి తదితరులు



పలాస: సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోంపేట: ఇస్కలపాలేంలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



కోటబొమ్మాళి: ఎలమంచిలిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- బోరుభద్ర పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం

నందిగాం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బోరుభద్ర పంచాయతీ బోరుభద్ర, కృష్ణరాయపురం, కామధేను, కంచివూరుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బోరుభద్ర ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిటి వీరన్న, నాయకులు హనుమంతు బుజ్జిదొర, కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి, పైలాడ లావన్న, అట్టాడ శ్రీనివాసరావు, కోనారి రామారావు, తమిరె దేవేంద్ర, కణితి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కంచిలి: క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని గొల్లకంచిలి గ్రామంలో కంచమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, డొక్కరి దాలయ్య, డొక్కరి నారాయణరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి అలరిస్తున్న సాయిరాజ్

నవధాన్యాల కిట్లు తయారీ

కంచిలి: మండలంలోని అంపురం గ్రామంలో గ్రామైక్య సంఘాలతో నవధాన్యాల కిట్ల తయారీని శనివారం చేపట్టారు. ప్రకృతి వ్యవసాయం విధానం మండల యాంకర్ టి.శివానందం నేతృత్వంలో సుమారు 30 రకాల విత్తనాలు, ఒక ఎకరానికి 10 నుంచి 13 కిలోలు చొప్పున ప్యాకింగ్ చేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, డివిజన్ యాంకర్ యశోద, మండల యాంకర్‌లు శివానందం, కుమారి, లోహిదాసు, తులసయ్య తదితరులు పాల్గొన్నారు.



నవధాన్యాల కిట్లు తయారు చేస్తున్న రైతులు

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. క్రీస్తు పునరుత్థాన సందేశాలతో ర్యాలీలు చేపట్టారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సోంపేట: రన్ ఫర్ జీసస్ నిర్వహిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

మందస: మండలంలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఎల్.యోగి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మందస, హరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ఇచ్ఛాపురం: పట్టణంలో సబ్‌స్టేషన్ పరిధిలోని వీకేపేట, కొళిగాం రోడ్డు, గొల్లవీధి, ఫకీర్‌పేట, రత్తకన్న తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను ఆదివారం నిలిపివేయనున్నట్లు ఏఈ గోవిందరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

అవగాహన సదస్సు నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి విద్యావాహిణి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఆర్థిక విద్య, ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక ఎదుగుదలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా శిక్షకుడైన డాక్టర్ బలరాం హాజరవుతారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించారు.

పరామర్శ

కంచిలి: మండలంలోని సామంతరామచంద్రాపురం గ్రామానికి చెందిన పాలిన సీతారాం (39) అనే వలస కూలీ దుబాయిలో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో స్థానిక సర్పంచ్ డొక్కరి తులసి, ఆమె భర్త, వైఎస్సార్‌సీపీ నేత బలరాంలు మృతుని కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కోటబొమ్మాళి: మల్లమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తిలక్

కోటబొమ్మాళి: మండలంలోని దుప్పలపాడు పంచాయతీ కొప్పలపేటలో టెక్కలి 4వ ఎంపీటీసీ కూన పార్వతి అత్త కూన మల్లమ్మ ఇటీవలి మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి శనివారం పరామర్శించారు. వారితో పాటు నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామమూర్తి, కిల్లి రామ్మోహనరావు, సత్తారు సత్యం, గురువెల్లి సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

అరసవల్లి: టెక్కలి మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి కోరారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా దువ్వాడ వాణి మాట్లాడుతూ.. టెక్కలిలో కొన్నిచోట్ల మంచినీటి పథకాలు అసంపూర్తిగా ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాస్ ప్రసాద్‌ను ప్రశ్నించారు. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో టీడీపీ నేతలు జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఆరు ఇళ్లను కూల్చేశారని, అయితే పోలీసులు కేసు నమోదు చేసినా, దీనిపై హౌసింగ్ అధికారుల స్పందన బాగోలేదని సంతబొమ్మాళి జెడ్పీటీసీ వసంత రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు ఈ ఘటన సమాచారం జిల్లా హౌసింగ్ పీడీతో పాటు జేసీ నవీన్‌కు తెలియదని సభలో చెప్పడం బాధాకరమన్నారు. సమావేశంలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ పాల్గొన్నారు.

నేడు తులసమ్మ సంబరాలు



కొలువైన ధనరాజుల తులసమ్మ తల్లి



దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఫైల్)

- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- అమ్మవారిని దర్శించుకోనున్న సుమారు 60 వేల మంది భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవంగా, ప్రవాసాంధ్రుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్న ధనరాజుల తులసమ్మ సంబరానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని లొద్దపుట్టిలో కొలువైన ధనరాజుల తులసమ్మకు ప్రతిఏటా ఏప్రిల్ రెండో ఆదివారం రోజున సంబరం చేయడం ఆచారం. లొద్దపుట్టి గ్రామస్తులు ఈ మహాయజ్ఞానికి పూనుకుంటారు. ఆంధ్రా, ఒడిశా నుంచి ప్రతిఏటా ఈ సంబరానికి సుమారు 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. అయితే ఈ ఏడాది అదనంగా మరో పదివేల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. స్థానిక 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి ఈ ఆలయానికి ఎటువంటి తలుపులు గానీ, బందోబస్తు గానీ ఉండకపోవడం విశేషం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గ్రామస్తులతో పాటు పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులందరికీ భోజన వసతి కల్పించనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒక్కరోజు పాటు ఈ ఉత్సవం జరుగనుంది.

నిరంతరం చల్లదనం

మొక్కుబడులు తీర్చుకునేందుకు ప్రతీ ఆది, మంగళవారాల్లో వందలాది మంది భక్తులు అమ్మవారికి చల్లదనం చేస్తుంటారు. ఆంధ్రా, ఒడిశా ప్రాంతాల్లోని యువకులకు గల్ఫ్ దేశాల్లో మంచిగా ఉద్యోగాలు దొరకాలని, క్షేమంగా తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని మొక్కుకుంటారు. అనంతరం స్వదేశానికి వచ్చిన కూలీలు వేలాది రూపాయలు వెచ్చించి ఘనంగా, అత్యంత వైభవంగా ఇంటి సంబరాలు చేస్తుంటారు. గతంలో జాతీయ రహదారి విస్తీరణ సందర్భంలో మర్రిచెట్టు మొదట్లో నిర్మించిన గర్భగుడిని తొలగించేందుకు అధికారులు శతవిధాలుగా ప్రయత్నించినప్పటికీ, స్థానికులు ప్రతిఘటించడంతో తప్పని పరిస్థితుల్లో ఆలయానికి కాస్త దూరం నుంచి రహదారిని, అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు.

ఆర్థిక సాయం అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బెండి గ్రామానికి చెందిన అల్లాడ మహాలక్ష్మి కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతోంది. దీంతో బాధితురాలి పరిస్థితిని వివరిస్తూ ఇటీవల సాక్షి పత్రికలో 'కన్నీటి కథ' శీర్షికతో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది దాతలు ముందుకు రాగా, శనివారం సరుబుజ్జిలికి మండలానికి చెందిన 'రేపటి ప్రయోజనం కోసం (ఆర్‌పీ) ఫౌండేషన్' సభ్యులు రూ.9 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే గ్రామంలో మరికొంతమంది యువకులు విరాళాలు సేకరించి మరో రూ.13 వేలు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌పీ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు, సభ్యులు వెంకటరమణ, దాలిరాజు, రామశంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలితో ఆర్‌పీ ఫౌండేషన్ సభ్యులు